


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

29 మార్చి ,2025 శనివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## పంటలకు మద్దతు ధరల

# చట్టం చేయాలి




**రామగిరి, మార్చి 28 :** రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని, అన్ని రకాల వడ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి వెంటనే బోనస్ చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ%ౌ% వ్యవసాయోత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగ ఆత్మస్థైర్యాన్ని కుంగతీసే విధంగా ఉందని విమర్శించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలు పెంచాలని రైతాంగం పెద్ద ఎత్తున చేస్తున్న ఉద్యమాలకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు పుండు మీద కారం చల్లినట్టుగా ఉందన్నారు. ప్రకృతి ఒకవైపు నుండి, పాలకులు ఇంకోవైపు నుండి మార్కెట్ శక్తులు ఇంకొక వైపు నుండి రైతాంగ మూలుగను పీల్చి పిప్పి చేయడానికి పూనుకున్నట్లు విమర్శించారు. ఎంఎస్పీ నిర్ణయంపై రైతాంగం దిగ్భ్రాంతి ఎన్నికలకు ముందు వ్యవసాయ ఉత్పత్తులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేస్తామన్న మోడీ గారి మాటలు నీటి మూటలయ్యాయని ఎద్దేవా చేశారు. ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలన్న ప్రతిపాదనను తుంగలో తొక్కి ఉత్పత్తి ఖర్చులకే 21 శాతం తగ్గించి ఎంఎస్పిని నిర్ణయించడంతో రైతాంగం దిగ్భ్రాంతికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంభాల గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించలేదన్నారు. ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా నిధులను సాగుచేస్తున్న రైతులందరికి విడుదల చేయాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని మిగిలిన వారందరికి అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, లేనిఎడల ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించాలన్నారు. శ్రీశ్కెలం సొరంగం మార్గంలో మృతి చెందిన కుటుంభాలకు ప్రభుత్వం రూ.2 కోట్లు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి రిజర్వాయర్లలో నీరు స్టోరేజ్ చేయాలని అన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారో నిర్ధిష్టమైన కాలపరిమితి ప్రకటించాలన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ధాన్యం కేంద్రాలను ప్రారంభించాలన్నారు. గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణం, జాతీయ రహదారుల వెంట సర్వీస్ రోడ్లను వేయాలన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆధాయం రాబట్టేందుకు ఎల్‌ఆర్‌ఎస్ పథకం పెట్టిందని దుయ్యబట్టారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను గుర్తించిన లబ్ధిదారులకు వెంటనే అందించాలన్నారు. పాలడుగు నాగార్జున అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్ లక్ష్మినారాయణ, వి. వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గంజి మురళీదర్, పి.నర్సిరెడ్డి, మల్లం మహేశ్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, సరోజ, అనురాధ, శంకర్, చంద్రమౌళి, ఆనంద్, నగేశ్, వెంకులు, వెంకన్న, సైదులు, బయ్యన్నపాల్గొన్నారు.

## బిజెపి మతతత్వ విధానాన్ని తిప్పికొట్టాలి



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల ఆస్తిపన్ను

# బకాయిలు రూ.3.62కోట్లు

◆ **ఆస్తిపన్ను చెల్లించిన సబ్ కలెక్టరేట్, తహసీల్ కార్యాలయాలు**



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 28:-** మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 520 ఆస్తుల కింద సుమారు రూ.3.62 కోట్లు బకాయిలుండగా సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, తహసీల్దార్ ఎన్.హరిబాబు ఆస్తి పన్ను చెల్లించి బోణీ చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ సుమారు 10కోట్ల రూపాయల ఆదాయం చూపితే కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నుండి 10 నుండి 15 కోట్ల రూపాయల వరకు నిధులు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఇప్పటి వరకు ప్రైవేట్ ఆస్తుల ఆస్తి పన్ను వసూలు పై దృష్టి పెట్టిన అధికారులు ఇప్పటి వరకు సుమారు రూ.1.5 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు. ఆస్తిపన్ను ప్రభుత్వ కార్యాలయాలు కూడా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్ఎస్పి క్యాంపు కార్యాలయాలు, సిబ్బంది క్వార్టర్స్ కలుపుకుని సుమారు 3 కోట్ల రూపాయల పైనా బకాయి ఉన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వివిధ శాఖల కార్యాలయాలు కలిపి సుమారు 60 లక్షల రూపాయలు బకాయి ఉన్నారు. ఇలా బిఎస్ఎన్ఎల్, తపాల శాఖ, రైల్వే, ఎఫ్సీఐలు ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు కూడ చెల్లిస్తే ఆర్థిక సంఘం నిధులు వెంటనే వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద లక్ష్యం సాధించేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సెలవు రోజుల్లో కూడ కష్ట పడుతున్నారు.

## రైతులపై దాడులకు పాల్పడిన వారిపై

# చర్య తీసుకోవాలి



# రైతులపై దాడులకు పాల్పడిన వారిపై
# చర్య తీసుకోవాలి

◆ రైతాంగం పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి
◆ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
◆ ఎస్కేయం డిమాండ్




**సూర్యాపేట(నవభూమి) :** రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రంలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతాంగం పై పోలీసులు కర్కశంగా దాడి చేసి రైతుల శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మండారి డేవిడ్ కుమార్, ములకలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, బూర వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతుల శిబిరాలను తొలగించి అక్రమ కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ కే యం దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో శిబిరాలు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్న రైతులపై పంజాబ్ రాష్ట్రంలో ఉన్న ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రైతుల శిబిరాలను ధ్వంసం చేసి 600 మంది రైతులను అరెస్టు చేసి 300 పైగా మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని ప్రభుత్వం తక్షణమే రైతులపై పెట్టిన కేసులను వెంటనే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించడం తగదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని దేశ రాజధాని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన నిర్వహించడం మూలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెబుతూ 14 రాతపూర్వక హామీలు ఇచ్చిందన్నారు. హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల మరిన్ని పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కు సుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, బోల్క పవన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సత్తా చాటిన శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు





**కోదాడ మార్చి28(నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. శుక్రవారం ప్రతిభ చాటిన విద్యార్థులను శాలువా బొకే లతో అభినందించారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాలలో షేక్ జాస్మిన్ 6వ తరగతికి, సత్యసాయి పవన్ సాక్షాత్ 9వ తరగతికి సీటు సాధించారు అని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైతం నవోదయ సాధించి పెట్టిన ఏకైక సమస్త బాలాజీ అకాడమీ అని అన్నారు. బాలాజీ అకాడమీ స్థాపించి అనతి కాలంలోనే అనేక ర్యాంకులు నవోదయ సైనిక్ సాధించినట్లు తెలిపారు. సహకరిస్తున్న తల్లి దండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి




**గరిడేపల్లి నవభూమి** కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అన్ని రంగాల వర్గాల ప్రజలు బహిరంగ సభను విజయవంతం చేయాలి సుందరి నాగేశ్వరరావు గడ్డిపల్లి మాజీ సర్పంచ్ గరిడేపల్లి మండల ప్రజలకు మరియు గడ్డిపల్లి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 30 ఉగాది పర్వదినం నాడు హుజూర్నగర్ లో బహిరంగ సభ విజయవంతం చేయాలని గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు కోరారు అభివృద్ధి ప్రధాన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరా శాఖ మాత్యులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబంలోని రేషన్ కార్డుదారులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి మొట్టమొదటిసారిగా హుజూర్నగర్ నియోజకవర్గానికి ముఖ్యఅతిథిగా మార్చి 30 ఆదివారం సాయంత్రం విచ్చేయుచున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి స్వాగతం పలకాలని రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక ఘట్టాన్ని సీఎం బహిరంగ సభ ను విజయవంతం చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ లోని వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అన్ని వర్గాల ప్రజలు అభిమానులు భారీగా తరలి వచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు కోరారు

## అవయవ దానం బిల్లు ఆమోదంపై మట్టి మనిషి వేనేపల్లి హర్షం

**మిర్యాలగూడ మార్చి 28:-** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వైద్యరంగం లో మానవ అవయవ మార్పిడికి దోహద పడే అవయవదానం బిల్లు రాష్ట్ర ప్రభుత్వం, శాశనసభ లో బిల్లు ఆమోదం గొప్ప పరిణామమని కృషిచేసిన అధికార ప్రతిపక్ష శాసన సభ్యులకు సభకు మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లు తో పాటు అవయవాదానం చేసిన వారికి ప్రభుత్వ గౌరవ లాంచనాలతో అంత్యక్రియలు చేయాలన్నారు. అవయవదానం, శరీర దానం చేసిన కుటుంబం పేద కుటుంబం అయితే ప్రోత్సాహానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆధనంగా కేటాయించాలన్నారు.ఆ కుటుంబానికి ఉచిత విద్య, వైద్యం ఆరోగ్యభిమా కల్పించాలన్నారు.ప్రభుత్వ స్థలం గాని ఇల్లుగాని కేటాయించాలన్నారు. బిల్లు ఆమోదించారు కాబట్టి అమలు చేయాలన్నారు.గతంలో ఈ విషయాలపై ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రికి లేఖలు రాసినట్టు తెలిపారు. చాలా కాలంగా వీటికోసం ఎదురుచూస్తున్నామన్నారు .

# బిజెపి మతతత్వ విధానాన్ని తిప్పికొట్టాలి

◆ జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 28** దేశంలో బిజెపి పాలన తో అధికార నియంతత్వం కొనసాగుతుందని, బిజెపి అనుసరిస్తున్న మత విధానాలు తిప్పి కొట్టే సమయం ఆసన్నమైందని జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు.పురపాలక కేంద్రంలో శుక్రవారం పట్టణ, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ పిలుపుమేరకు టై అండ్ డై ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సమిదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పట్టణ నాయకులతో పాటు దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ సర్వ మతాలకు సర్వ విధానాలకు భారతదేశం ప్రపంచంలో ఒక మచ్చుతునకని ఆయన తెలిపారు. కానీ నేడు బిజెపి అధికారంలోకి వచ్చాక సెక్యులర్ దేశాన్ని మతతత్వాన్ని రుద్ది విద్వేషాలను రెచ్చగొడుతుందని ఆయన తెలిపారు. నాడు గాంధీ అంబేడ్కర్ సాధించిన స్వరాజ్యంలో రూపొందించిన రాజ్యాంగాన్ని తన ఇష్టానుసారంగా కాల దక్కుతూ హక్కులను కాలరాస్తూ వ్యవహరిస్తున్న అన్నారు. దేశంలో అందరూ సమానమని ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతో ఉందని కాంగ్రెస్ కాయలు కర్తలు గ్రామ గ్రామాన దీన్ని ప్రచారం చేస్తూ మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టకుండా చూడాల్సిన ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ ,పాక మల్లేష్ యాదవ్ ,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లాలయ్య, మద్ది అంజిరెడ్డి, కుక్క



దానయ్య, మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు తోట శ్రీని



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

## ఆరుగురికి జరిమానా

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు


## ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం




**సూర్యాపేట మార్చి 28** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి బి వెంకటరమణ ముందు శుక్రవారం హాజరు పరచగా అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి 8000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం... ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం ఆధ్వర్యంలో మార్చి 27 సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని శుక్రవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి బి వెంకటరమణ న్యాయమూర్తి గారి ఎదుట హాజరు పరిచారు. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు మిగిలిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ... వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

# కేంద్రీయ విద్యాలయం ప్రవేశాలను ఆన్లైన్లో పరిశీలించిన యాజమాన్య కమిటీ

**మిర్యాలగూడ నవభూమి మార్చి 28:-** మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామశివారులో ఉన్న కేంద్రీయ విద్యాలయం బాలవికాస్, ఒకటో తరగతిలో ప్రవేశాలను విద్యాలయం యాజమాన్య కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఆన్ లైన్లో పరిశీలించారు. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్ లను విద్యాలయ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధులు, సభ్యులైన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తరపున తహసీల్దార్ ఎన్.హరిబాబు, ప్రిన్సిపాల్ కె.ప్రసాద్, ఉపాధ్యాయుల సమక్షంలో ఆన్లైన్లో పరిశీలించి ఎంపిక చేశారు. మిర్యాలగూడ విద్యాలయంలో బాలవికాస్, ఒకటో తరగతుల్లో చెరో40సీట్లుండగా 200 దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటినీ పరిశీలించి నిబంధనల ప్రకారం అడ్మిషన్ ఇవ్వనున్నారు.





# రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరాకు సిద్ధం





**మిర్యాలగూడ నవభూమి మార్చి 28:-** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం సరఫరాకు సిద్ధమవుతున్న రేషన్ దుకాణాలు. రాష్ట్రంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏప్రిల్ ఒకటి నుండి ప్రారంభించేలా చౌక ధర దుకాణాలకు పౌరసరఫరాల అధికారులు లారీల్లో తరలిస్తున్నారు. మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలకు చెందిన 200 దుకాణాలకు 3700 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 88 దుకాణాలకు సుమారు 1400 క్వింటాళ్లలో బియ్యం రవాణా చేస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించిన మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎండి.జావేద్ తెలిపారు. తొలుత రేషన్ షాప్ దుకాణ దారుల సమావేశంలో తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ కార్డుదారులకు సక్రమంగా సన్న బియ్యం సరఫరా చేయాలని కోరారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అయన అన్నారు.

# మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## దళిత సంఘాల ఐక్యవేదిక

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌కు వినతి

**మిర్యాలగూడ నవభూమి,** ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించాలని దళిత సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన ఐక్య దళిత సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ జయంతి, 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సభలను జయప్రదం చేయాలని ప్రజలకు దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలు ఘనంగా సన్మానించాలని దళిత సంఘాల నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కు వినతిపత్రం సమర్పించి కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, మచ్చ ఏడుకొండలు తలకొప్పుల సైదులు, బొప్పని నాగేష్, పుట్టల దినేష్ వజ్రగిరి అంజయ్య, మారం శ్రీనివాస్, నాగభూషణం, మదుపు శ్రీను, సంద్ర నాగరాజ్, తిరుమలగిరి అంజి, బెన్నీ, ఇమ్మానియేల్, ఈశ్వరచారి, మహేష్ గౌడ్, పూసల సత్యనారాయణ, కాశీ, కిరణ్ పాల్గొన్నారు





# భక్తాళ్లాపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెన్‌పహాడ్ ప్రతినిధి మార్చి 28(నవభూమి)** మండల పరిధిలోని భక్తాళ్లాపురం గ్రామ సబ్ స్టేషన్ లో 8.0 యమ్ వి ఏ. పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుచున్నందున ఈ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2. గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. గృహ వ్యవసాయ వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

# ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 28:-** ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక అరాఫత్ మస్జిద్ లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈద్గాల సమస్యలు లేకుండా చేస్తానని ఆయన అన్నారు. ఇఫ్తార్ కార్యక్రమం సోదర భావం పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం దేశం, రాష్ట్రంలో అమలు కాకుండా చూడాలని మౌలానా కోరారు. అనంతరం భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖర్రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ముస్లిం పెద్దలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింల నిరసన

**కోదాడ, నవభూమి,** : వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ముస్లిం మత పెద్దలు మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది, ముఫ్తీ అతార్ మౌలానా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని అన్ని మసీదుల్లో చేతులకు నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారిపై శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర చర్యలను లౌకికవాదులు ఖండించాలని కోరారు. బిల్లును ఉపసంహరించుకోకపోతే ముస్లింలంతా ఉద్యమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు నయీమ్ భాయ్, మహిమూద్, మజాహార్, మహమ్మద్ సాబ్, మునీర్, అలీబాయ్, అబ్బు, ఆసిఫ్, అల్తాఫ్, జాకీర్ పాల్గొన్నారు.నేరేడుచర్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన నేరేడుచర్ల : నేరేడుచర్లలో జాన్ పహాడ్ రోడ్డులోని మసీదు వద్ద ముస్లింలు నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచెర్ల మసీద్ ముఫ్తీ షోయబ్ ఆలం, సదర్ ఇబ్రహీం, యాకూబ్, నజీర్, ఇస్తియాక్, జానీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది అభయహస్తం కాదు భస్మాసుర హస్తం



సంస్థాన్ నారాయణపురం, (నవభూమి) : కాంగ్రెస్ పార్టీది అభయ హస్తం కాదు భస్మాసుర హస్తం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500, ఆసరా పింఛన్ రూ.4 వేలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్నట్లు దుయ్యబట్టారు.పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గుజ్జ గ్రామంలో దరఖాస్తులు స్వీకరించగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించినట్లు తెలిపారు. దరఖాస్తులను ప్రజల తరపున తాసీల్దార్, జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, నాయకులు కుకుడాల మహేందర్ రెడ్డి, ఎలిజాల శీను, భాస్కర నరసింహ, వంగరి రఘు, నందగిరి జగత్, కుమార్, సంపతి సుధాకర్ రెడ్డి, భూసా శీను, గూడూరు మంజునాథ్ రెడ్డి, బద్దం యాదయ్యగౌడ్, కట్కూరి శ్రీకాంత్ గౌడ్, ఓర్సు విజయ్ పాల్గొన్నారు.

## కొర్రీలు పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



తిప్పర్తి, (నవభూమి) : అధికారులు ఎట్లాంటి కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో రైతులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ అధికారులు తాలు పేరుతో కొర్రీలు పెడుతున్నారని, లేదంటే తూకంలో కోత విధించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.ఆరుగాలం కష్టించి పంటను పండిస్తే అధికారులు వివిధ రకాల సాకులు చెబుతూ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఎట్లాంటి కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వచ్చి సర్ది చెప్పడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

## ఉండ్రుగొండలో రుద్రాభిషేకం

చివ్వెంల, (నవభూమి) : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల మండల పరిధిలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నెలకొన్న ఉమా మహేశ్వర ఆలయంలో శుక్రవారం ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ మాస శివరాత్రి సందర్భంగా మంత్రమూర్తి మనోహర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎండుతున్న ఎర్రంబెల్లి



యాదాద్రి భువనగిరి, (నవభూమి) : భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో నీటి కోసం అల్లాడుతున్నది. సాగునీరు లేక ఎక్కడ చూసినా పొలాలు నెర్రెలు వారుతున్నాయి. చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోతున్నాయి. ఎక్కడైనా కొద్దోగొప్పో ఆశాజనకంగా ఉన్న పొలాలను కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. తలాపున కాళేశ్వరం కాల్వ, బునాదినాని కాల్వ ఉన్నా నీళ్లు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మరోవైపు గ్రామంలో తాగునీరు, గృహ అవసరాలకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఎర్రంబెల్లి గ్రామంలో 200 వరకు కుటుంబాలు ఉన్నాయి. 600 వరకు జనాభా ఉంది. ఈసారి వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో రైతులు సాగుకు వెనుకంజ వేశారు. అనేక మంది నాలుగు మడులకు బదులు ఒక మడి మాత్రమే చేశారు. భూగర్భ జలాలు వేగంగా పడిపోవడంతో బోర్లు, బావులు ఎండిపోయాయి. దాంతో సాగు చేసిన అరకొర పంట కూడా చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అనేకమంది కొత్తగా బోర్లు వేసినా చుక్క నీరు పడడం లేదు. ఫలితంగా ఎకరాలకు ఎకరాలు ఎండిపోయాయి. చేసేది లేక రైతులను పంటలను పశువుల మేతకు వదిలిపెడుతున్నారు. ఇంకొంతమంది రైతులు చివరి ప్రయత్నంగా ట్యాంకర్లతో నీళ్లు పెడుతున్నారు. వారం, పది రోజులు నీళ్లు అందిస్తే పంట చేతికి వస్తుందనే ఆశతో ఒక్కో ట్యాంకర్‌కు రూ.500 నుంచి 800 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. ఊరికి ఆనుకునే కాల్వలు ఉన్నా..ఎర్రంబెల్లి మీదుగా అటు కాళేశ్వరం కాల్వ, ఇటు బునాదిగాని కాల్వ వెళ్తున్నాయి. రెండూ మీటర్ల దూరంలోనే ఉన్నాయి. గతంలో బునాదిగాని కాల్వకు నీళ్లు వదిలేవారు. బునాదిగాని చెరువు నిండేది. ఈసారి కాల్వతోపాటు బునాదిగాని చెరువు కూడా ఎండిపోయింది. అనాజిపురం చెరువు కూడా ఎండిపోయే దశకు చేరడంతో నీళ్లు వదలడం లేదు. ఫలితంగా భూగర్భ జలాలు ఇంకి.. సాగునీటికి కష్టాలు తప్పడం లేదు. మరోవైపు కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం కాల్వ కూడా వృథాగా ఉంటున్నది. బస్వాపూర్ నుంచి కాల్వ వచ్చే మార్గంలో కలెక్టరేట్ సమీపంలో జాతీయ రహదారి వద్ద లింక్ పూర్తి కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా కనీసం పట్టించుకోలేదు. బస్వాపూర్ నుంచి జలాలను విడుదల చేస్తున్నా లింక్ లేకపోవడంతో ఎర్రంబెల్లి కాల్వకు నీళ్లు రావడంలేదు.తాగునీటికీ కష్టాలే..గ్రామంలో తాగు నీరు, ఇతర అవసరాలకు సైతం అవస్థలు తప్పడం లేదు. గతంలో నీటి సరఫరా బాగానే ఉండేదని, ఇటీవల సరిగ్గా లేదని గ్రామస్తులు చెబుతున్నారు. రెండు, మూడు రోజులకోసారి నీళ్లు వదులుతున్నారని, రెండు, మూడు బిందెలు కూడా రావడం లేదని వాపోతున్నారు. దాంతో అనేక మంది ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి.సాయంత్రం తర్వాత జనరేటరే దిక్కు..నేను తొమ్మిదెకరాల్లో వరి పెట్టాను. ఐదు బోర్లు ఉంటే నాలుగు ఎండిపోయాయి. ఇప్పటికే ఎకరం వరకు పంట ఎండిపోయింది. పంట చివరి దశకు వచ్చింది. ఎట్లయినా కాపాడుకోవాలని అరకిలోమీటరు దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నా. అందుకు పైపులకే 30 వేల రూపాయలు అయినయ్. ప్రభుత్వం సాయంత్రం 5గంటల నుంచి కరెంట్ సరఫరా బంద్ చేస్తుండడంతో ఐదింటి నుంచి రాత్రి 11గంటల వరకు జనరేటర్ వాడుతున్న. అప్పుడైతే జర నీళ్లు వచ్చే అవకాశం ఉంటున్నది. గంటకు మూడు లీటర్ల డీజిల్ పడుతున్నది. రోజుకు 1,500 నుంచి 2వేల రూపాయలు డీజిల్‌కే అయితున్నయ్. వారం, పది రోజులైతే పంట చేతకొస్తది. మాకు బునాదిగాని కాల్వ ఉన్నా ఈసారి నీళ్లు లేక ఎండిపోయింది. కాళేశ్వరం కాల్వకు లింక్ ఇస్తే ఇన్ని బాధలు ఉండేవి కాదు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు

యాదాద్రి భువనగిరి, (నవభూమి) : కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల ప్రారంభ సూచికగా హనుమకొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం భువనగిరిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆలేరు నియోజవర్గం నుంచి 600 సొంత వాహనాలు, 200 బస్సుల్లో శ్రేణులు తరలివెళ్లాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలన ఎంత దుర్భరంగా ఉందో హన్మకొండ సభ చాటి చెబుతుందన్నారు. కాంగ్రెస్ ఏ ఒక హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. అధికారిక లెకల ప్రకారమే రాష్ట్రంలో 400 మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, అనధికారికంగా ఇంకెంతో మంది ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లో ఓల్టేజీ కరెంట్‌తో వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులు మరింత నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో ఎరువులు లేక, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సాగు, కరెంటు సరిగ్గా లేక పంటలు ఎండిపోతుంటే పట్టించుకోకుండా రేవంత్‌రెడ్డి అవహేళనగా మాట్లాడుతున్నారని, ఆయన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎండలకు పంటలు ఎండిపోయాయని మాట్లాడడం సరికాదని అన్నారు. రైతులకు ధైర్యం చెప్పాల్సిన ప్రభుత్వాలే వారిని మనోవేదనకు గురిచేసేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రుణమాఫీపై కాకి లెకలు పకనపెట్టి.. అర్హులందరికీ రుణమాఫీ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు పథకం కింద రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల కోరారు. ఎన్నికల ముందు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక కేవలం సన్నవడ్లకు మాత్రమే ఇస్తామనడం దుర్మార్గమన్నారు. అన్ని పంటలకు రూ.500 బోనస్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సంబంధించి ఉగాదిలోగా మంచి నిర్ణయం తీసుకోకపోతే, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రజా సమస్యలు, హామీల అమలుపై ప్రశ్నించిన విపక్ష, ప్రజా సంఘాల నాయకుల నిర్బంధంపైనే ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. సివిల్ వ్యవహారాల్లో పోలీసులు మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు.సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కర్రె వెంకటయ్య, పోలగాని వెంకటేశ్‌గౌడ్, బీసు చందర్ గౌడ్, మహ్మద్ ఖలీల్, సటు తిరుమలేశ్, పిన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోటకూర అనురాధాబీరయ్య, పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీలు ఇందిరాసత్యనారాయణరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రామిరెడ్డి, మొగలుగాని మల్లేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

